TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 98 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.02.11.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## మెడికల్ పీజీ యాజమాన్య కోటాలో 85 శాతం సీట్లు స్థానికులకే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో పీజీ వైద్య విద్య విద్యార్థులకు గత పదేండ్లుగా జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించిం ది. మెడికల్ పీజీ యాజమాన్య కోటా సీట్ల భర్తీలో తెలంగాణ విద్యార్థులకు 85 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఇప్పటివరకూ యాజమాన్య కోటా సీట్లన్నీ ఆల్ ఇండియా కేటగిరీలో భర్తీ అవుతున్నా యి. ఇక నుంచి 85 శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కనున్నాయి. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ పీజీ కోటాలో 85 శాతం సీట్లు స్థానిక విద్యార్థుల కు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 318 మెడికల్ పీజీ సీట్లు, 70 డెంటల్ పీజీ సీట్లు కలిపి మొత్తం 388 సీట్లు అదనంగా రానున్నాయి. ఇందుకు సంబంధించి వెంటనే ఉత్తర్వులను జారీ చేయాలంటూ వైద్యారోగ్య శాఖ కార్యదర్శిని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో పీజీ కోసం ఎంబీబీఎస్ విద్యార్థులు పడుతు న్న కష్టాలపై ప్రభుత్వం సరైన సమయంలో నిర్ణయం తీసుకు న్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హకు జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. వైద్య విద్యపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మెన్ డా. రాజీవ్ పేర్కొన్నారు. ఇకపై యాజమాన్య కోటా సీట్లలో సింహభాగం తెలంగాణ స్థానికులకే దక్కుతాయనీ, ఇది శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య మరింతగా పెరగనుంది. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుంది.

పదేండ్లుగా అన్యాయం

మెడికల్ పీజీ స్టేట్ కోటా యాజమాన్య సీట్ల భర్తీలో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతూ వచ్చింది. 25 శాతంగా ఉన్న యాజమాన్య కోటా-1 సీట్లలో తెలంగాణలో మాత్రం 100 శాతం ఆల్ ఇండియా కోటాగా చూపిస్తూ వస్తే ఏపీలో మాత్రం ఇదే కోటాను 85 శాతం స్థానికులకే రిజర్వ్ చేశారు. తెలంగాణ లోనూ 25 శాతంగా ఉన్న యాజమాన్య కోటా-1 సీట్లలో తెలంగాణలోనూ 85 శాతం స్థానికులకే కేటాయించాలని రాష్ట్రానికి చెందిన వైద్య విద్యార్థులు, వారి తల్లితండ్రులు, వైద్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదన్న ఆరో పణలు వచ్చాయి. గతేడాది వరకు కూడా ప్రభుత్వం పాత విధానంలోనే సీట్లను కేటాయించింది. స్థానిక కోటా లేకపోవడంపై తెలంగాణ వైద్య విద్యా ర్థులు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీలో ఇస్తున్నప్పుడు ఇక్కడెం దుకు అన్యాయం జరుగుతున్నదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకున్న వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. మంత్రి విజ్ఞప్తికి స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఉత్తర్వులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. దీంతో పదేండ్లపాటు విద్యార్థులకు జరుగుతున్న అన్యాయానికి తెరపడింది.

తెలంగాణ విద్యార్థులకు దక్కనున్న 388 పీజీ సీట్లు

ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26)లో రాష్ట్రంలో 31 పీజీ మెడికల్ కాలేజీలు 2,983 సీట్లను అందిస్తున్నాయి, వాటిలో 12 ప్రభుత్వ (1,472 సీట్లు), 19 ప్రయివేట్ కాలేజీలు (1,511 సీట్లు) ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీలలో 50 శాతం సీట్లు ఆల్ ఇండియా కోటా కింద, 50 శాతం సీట్లు రాష్ట్ర కోటా పరిధిలోకి వస్తాయి. ప్రయివేట్ కాలేజీలలో 50 శాతం రాష్ట్ర కోటా పరిధిలోకి, మిగిలిన 50 శాతం యాజమాన్య కోటా కిందకు వస్తాయి. 741 పీజీ మెడికల్ యాజమాన్య కోటా సీట్లలో 374 సీట్లు యాజమాన్య కోటా-1 (ఎంక్యూ-1)కు చెందినవి. ప్రభుత్వం సవరించిన కొత్త విధానం ప్రకారం 318 సీట్లు (85 శాతం) ఇప్పుడు తెలంగాణ స్థానికత ఉన్న అభ్యర్థు లకు రిజర్వ్ చేయబడతాయి. 56 సీట్లు (15 శాతం) ఆల్ ఇండియా కోటా కింద భర్తీ చేస్తారు. అలాగే 70 డెంటల్ పీజీ సీట్లు కూడా తెలంగాణ విద్యా ర్థులకే దక్కుతాయి. మొత్తంగా పీజీ మెడికల్, పీజీ డెంటల్ కలిపి తెలంగాణ స్థానికత ఉన్న విద్యార్థులకు 388 సీట్లు అదనంగా లభించనున్నాయి.

వైద్యరంగంలో కీలకమైన నిర్ణయం : దామోదర రాజనర్సింహ

రాష్ట్ర వైద్య చరిత్రలో ఇది మర్చిపోలేని రోజుగా మిగిలిపోతుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తెలిపారు. వైద్య విద్యార్థులు ఈ నిర్ణయం కోసం ఏండ్లుగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇది సాకారమైందన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణలో ప్రతిభావంతులైన యువ వైద్యులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని వివరించారు.

రాష్ట్ర ఆరోగ్య రంగం మరింత బలపడుతుందని ఆకాంక్షించారు. విద్యార్థుల పక్షాన, తెలంగాణ పక్షాన ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నేను.. తెలంగాణ ప్రజల బాణాన్ని

కరీంనగర్ : అమృత్ తెలంగాణ: 'కొందరు నన్ను వారి బాణం, వీరి బాణం అంటున్నారు. నేను ఎవరి బాణాన్నీ కాదు.. తెలంగాణ ప్రజల బాణాన్ని' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడిందని, దాన్ని భర్తీ చేసేందుకే ప్రజల పక్షాన పోరాడేందుకు తాను, తన శ్రేణులు వచ్చాయని చెప్పారు. తన భర్త.. అందు లోనూ తన సోదరుడికి బావ అని చూడకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ కుటుంబసభ్యులను విమర్శించారు. తనకెలాంటి బంధుత్వాలూ లేవని, తానిప్పుడు ఫ్రీ బర్డ్‌నని చెప్పుకొచ్చిన ఆమె రాష్ట్ర రాజకీయాలపైనా, ప్రజల సమస్యలపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లాలో కొనసాగుతున్న జాగృతి జనంబాట కార్యక్రమం శనివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో కచ్చితం గా రాజకీయ శూన్యత ఉందని కవిత అభిప్రాయ పడ్డారు. కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డామని ప్రజలు తనతో చెబుతున్నారని తెలిపారు. 'జాగృతి జనంబాట' పూర్తయిన తర్వాత తమ కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీ యాజమా న్యాల ఆందోళనకు మద్దతుగా ఉండి, విద్యార్థులు నష్టపోకుండా పోరాటం చేస్తామని తెలిపారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ సరైన పోరాటం చేయలేదని విమర్శించారు. కరీంనగర్‌లో గ్రానైట్ మాఫియా మీద పోరాటం చేస్తానని, సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం




అమృత్ తెలంగాణ: ''బీజేపీ, బీఆరెస్‌ది ఫెవికాల్ బంధం. కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇచ్చి నవీన్ యాదవ్‌కు ఓటేసి గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించే బాధ్యతను నేను తీసుకుంటాను'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం రాత్రి బోరబండ, వెంగళరావు నగర్, ఎల్లారెడ్డిగూడ, తదితర ప్రాంతాల్లో ఆయన రోడ్డు షో నిర్వహించారు. బోరబండ కార్నర్ మీటింగ్‌లో సీఎం మాట్లాడుతూ బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు పెట్టాలని అడుగుతున్నారనీ, నవీన్‌యాదవ్ విజయయాత్రకు మళ్లీ వచ్చి ఈ చౌరస్తాకు పీజేఆర్ చౌరస్తాగా పేరు పెట్టుకుందామని అన్నారు. గత ఎన్నికల్లో అజారుద్దీన్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తామని మాట ఇచ్చామనీ, జూబ్లీహిల్స్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చి మీ ముందుకు తీసుకొచ్చామని అన్నారు. కారు షెడ్డుకు పోయిందనీ, బిల్లా రంగాలు ఆటోల్లో తిరిగి మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలిపారు. ఇవాళ కొత్తగా జూబ్లీహిల్స్‌లో సమస్యలు వచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు. 2007లో పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవం చేయాలంటే అభ్యర్థిని పెట్టి ఎన్నికలు తెచ్చిన దుర్మార్గుడు కేసీఆర్ అని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. ఇప్పుడొచ్చి సమస్యలను పరిష్కరిస్తామని కల్లబొల్లి మాటలు చెప్తే ఇక్కడి జనం నమ్మరన్నారు. అందరికీ రేషన్ కార్డులు ఇచ్చామనీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలందరికీ సన్నబియ్యం. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. 2014 నుంచి ఒక్క ఆడబిడ్డకూ మంత్రి పదవి ఇవ్వలేదనీ, తమ ప్రభుత్వంలో సీతక్క, కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామని చెప్పారు. మున్సిపల్ మంత్రిగా ఉండి కూడా కేటీఆర్ జూబ్లిహిల్స్ సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ఈ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లెలిని ఇంటి నుంచి పంపిన కేటీఆర్.. సునీతమ్మను మంచిగా చూసుకుంటాడా అని అన్నారు. నవీన్‌ను 30వేల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో బీజేపీ లోపయికారి ఒప్పందం చేసుకోవడంతోనే బీజేపీకి 8 ఎంపీ సీట్లు వచ్చాయన్నారు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి చేస్తామని బీజేపీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్ హనుమాన్ ఆలయం నుంచి జనప్రియ వరకు రోడ్డు షోలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్, ఎల్లారెడ్డిగూడ రోడ్డుషోలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలో నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయించి ముఖ్యమంత్రిగా తానే ఆవిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్న నందమూరిని అభిమానించని వారంటూ ఎవరూ ఉండరని, అటువంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని పెట్టకుండా అడ్డుపడ్డ దుర్మార్గుడు కేసీఆర్ అని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆ దుర్మార్గుడిని మూసీలో వేసి బొంద పెడతానన్నారు.

## ఆలయంలో తొక్కిసలాట

శ్రీకాకుళం:అమృత్ తెలంగాణ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో తొమ్మిది మంది భక్తులు మృతి చెందారు. వారిలో ఎనిమిది మంది మహిళలు, 12 ఏండ్ల బాలుడు ఉన్నారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.

రెయిలింగ్ కూలడంతో ఘటన?

కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయం పూర్తిగా ప్రయివేటు వ్యక్తుల అధీనంలో ఉంది. ఏకాదశి సందర్భంగా ఆ ఆలయం ప్రాముఖ్యత గురించి కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేశారు. ఈ ఆలయంలో ఏర్పాట్లు రెండువేల మందికి మాత్రమే సరిపోతాయి. కానీ శనివారం దాదాపు 25వేల మందికి పైగా భక్తులు ఈ ఆలయానికి తరలివచ్చారు. దీంతో అక్కడ తీవ్ర తోపులాట జరిగింది. మొదటి అంతస్తులో ఉన్న ఆలయానికి మెట్ల ద్వారా చేరుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భక్తులు మెట్లు ఎక్కుతూ ముందుకు కదులుతుండగా అక్కడి రెయిలింగ్ కూలిపోయింది. దీంతో అప్పటికే మెట్లపై కిక్కిరిసి ఉన్న భక్తులు నియంత్రణ కోల్పోయి ఒకరి మీద ఒకరు పడిపోయారు. ఏం జరుగుతుందోనని తెలుసుకొనే లోపే తీవ్రమైన తొక్కిసలాట చోటు చేసుకున్నదని ప్రత్యక్ష సాక్షులు, అధికారులు చెప్తున్నారు. ఈ ఘటనలో పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను వైద్య చికిత్స కోసం దగ్గరలోని ఆస్పత్రులకు తరలించినట్టు స్థానిక అధికారులు చెప్పారు. ఏడుగురు భక్తులు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనలో సుమారు 25 మంది గాయపడినట్టు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు సహా పలువురు ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

మృతులు వీరే

తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి వివరాలను అధికారులు వెల్లడించారు. టెక్కలి మండలం రామేశ్వరానికి చెందిన చిన్నమ్మి (50), పట్టిలసారి గ్రామానికి చెందిన రాపాక విజయ (48), వజ్రపుకొత్తూరు మండలానికి చెందిన నీలమ్మ (60), మందసకు చెందిన రాజేశ్వరి (60), బందావతి (62) నందిగాం మండలానికి చెందిన యశోదమ్మ (56), సోంపేటకు చెందిన నిఖిల్ (13), పలాసకు చెందిన అమ్మొడమ్మగా గుర్తించారు. రూప అనే మరో మహిళ కూడా ప్రాణాలు కోల్పోయింది. అయితే ఆమె వివరాలు తెలియాల్సి ఉంది.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం

ప్రమాద ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారికి సంతాపం, వారి కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ప్రధాని మోడీ దిగ్భ్రాంతి




తొక్కిసలాట ఘటన జరగడం విచారకరమని ప్రధాని మోడీ అన్నారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. ఈ ప్రమాదంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల పరిహారాన్ని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) ప్రకటించింది.

ఘటన అత్యంత విషాదకరం : ఏపీ సీఎం చంద్రబాబు

కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రమాదం తనను కలచివేసిందని చెప్పారు. ఈ మేరకు ఆయన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించినట్టు వివరించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినట్టు చెప్పారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

సమగ్ర విచారణకు ఆదేశం : హోం మంత్రి అనిత

ప్రమాద ఘటన గురించి ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వివరించారు. ఈ ఆలయానికి ప్రతి వారం రెండు వేల మంది వరకు భక్తులు వస్తారని చెప్పారు. ఆలయం మొదటి అంతస్తులో ఉన్నదనీ, భక్తులు 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లే క్రమంలో రెయిలింగ్ కూలిందన్నారు. దీంతో భక్తులు ఒకరిపై ఒకరు పడడంతో తొక్కిసలాట ఘటన జరిగిందని ఆమె తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించామన్నారు.

నాలుగేండ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

## రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకో

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా తన భాష మార్చుకోవాలని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీస మర్యాద లేకుండా బీఆర్ఎస్ నేతలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సీఎం హోదాకు తగదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రికి ఉన్న అలవాట్లు అందరికి ఉండవనీ, తనలాగే ప్రతి ఒక్కరు ఉండాలనడం మూర?త్వమన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించకుంటే సంక్షేమ పథకాలను ఆపుతామని రాజ్యాంగ బద్ధమైన స్థానంలో ఉన్న సీఎం ఓటర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేర్లను మార్చడం సరికాదని హితవు పలికారు. రూ.5 భోజన పథకం పేరును అన్నపూర్ణగా పెట్టామనీ, ఆదేమి కేసీఆర్ కుటుంబం పేరు కాదు కాదా అని నిలదీశారు. ప్రజలను భయపెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# స్వయం ఉపాధి దిశగా యువత ముందుకు రావాలి : జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సర్టిఫికెట్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ఆదిలాబాద్‌లోని టిటిడిసి భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ సెంట్రింగ్ యూనిట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. శిక్షణ పొందిన యువత నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని స్వయం ఉపాధి సాధించాలని సూచించారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను తీర్చిదిద్దడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. కష్టపడి నేర్చుకుంటే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు తప్పక లభిస్తాయని, జిల్లాలో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా మాట్లాడుతూ, శిక్షణ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోందని, మహిళలు కూడా ఈ రంగంలో ముందుకు రావాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు కలెక్టర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఎం, ఎపిఎం, న్యాక్ ఏడి స్వప్న రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.



కాటా జోకుతున్న శాసనసభ్యులు బొజ్జు పటేల్



తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అన్నారు. రైతులు తమ పంటను ప్రభుత్వానికే అమ్మాలని సూచించారు. నిర్ణిత సమయానికి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, రైతులకు వరి ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలుగకూడదని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే, చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరి ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్‌లోని శిక్షణ ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐఎస్ఎస్ అధికారుల బృందం జిల్లాకు పర్యటనకు వచ్చింది. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు వచ్చిన 16 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి వారిని పరిచయం చేసుకున్నారు. నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామం, తాంసి మండలంలోని బండల నాగపూర్, తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామాల్లో మూడు బృందాలుగా విభజించి పర్యటన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా, ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కూడా క్షేత్ర స్థాయి పరిశీలన చేయనున్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, పారిశుధ్యం, వ్యవసాయం, జీవనోపాధి తదితర అంశాలపై అధికారులు అధ్యయనం చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆదిలాబాద్ జిల్లా గురించి వివరిస్తూ, తెలంగాణ కశ్మీర్ గా పిలువబడే ఈ ప్రాంతంలో వివిధ మతాలు, కులాల ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారని చెప్పారు. కొమురం భీమ్‌ను ఆదివాసీలు తమ ఆరాధ్య దైవంగా భావిస్తారని, పత్తి సాగు ప్రధానంగా జరుగుతున్న రైతు ఆధారిత జిల్లా అని తెలిపారు. జిల్లాలో అమలవుతున్న ముఖ్యమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ROFR, రేషన్ కార్డులు తదితర పథకాలపై శిక్షణ అధికారులకు వివరాలు అందజేశారు. క్షేత్ర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పర్యటన ముగింపులో అధ్యయన ఫలితాలపై సూచనలు ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ కాజల్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, MCRHRD కోఆర్డినేటర్ స్వామి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెంబి మండలం నాగపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్.








కాటన్ జోకుతున్న ఎమ్మెల్యే బోజు పటేల్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అంతకుముందు సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థులతో కథలు చదివిపించి, లెక్కలను చేయించారు. పూర్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడిలో చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సవరణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ఆధార్ సవరణకు సంబంధించి ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ క్యాంపులను విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తలమడుగు, తాంసి, బీంపూర్, బోరజ్, జైనథ్, సాత్నాల మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తేదీ నుంచి జిల్లాలో ఆధార్ సవరణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థుల ఆధార్ వివరాల్లో తప్పుడు సమాచారం ఉన్నచో, వాటిని సరిచేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ముందుగానే విద్యార్థుల ఆధార్ వివరాలను పరిశీలించి, సవరణ అవసరమైతే ఆ వివరాలను క్యాంప్‌కు తీసుకురావాలని ఆదేశించారు. క్యాంపులు నిర్వహించబోయే పాఠశాలల్లో అవసరమైన అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో స్రవంతి, డిపిఓ రమేష్, ఈ డి ఎం రవి, అధికారులు రఘు, రమణ తదితరులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సోయా పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆ ప్రమాణాలకు అనుగుణంగా పంటను మార్కెట్‌యార్డుకు తీసుకురావాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు జారీ చేస్తున్నారని, ఆ టోకెన్ల ప్రకారం నిర్ణయించిన తేదీల్లోనే రైతులు తమ పంటను తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని సోయా పంటను మొత్తంగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట హిజ్రాల ఆందోళన

షాద్ నగర్ రూరల్ : అమృత్ తెలంగాణ: షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట హిజ్రాలు ఆందోళకు దిగారు. పట్టణంలోని సిఎస్కే వెంచర్ లో కరెంట్ కోతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏఈ కార్యాలయం.వద్ద ఆందోళన చేశారు. సీఎస్కే విల్లాస్ ఫేస్ 2లో యాజమాన్యం నిర్వాకం కారణంగా కరెంటు సరఫరాను విద్యుత్ శాఖ అధికారులు నిలిపి వేయడంతో రాత్రింబవళ్లు కరెంటు లేకపోవడంతో విసుగెత్తిన సీఎస్కే ఫేసు 2 విల్లాస్ లో నివాసముంటున్న కొంత మంది హిజ్రాలు శనివారం విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ఆగ్రహంతో షాద్ నగర్ పట్టణ విద్యు శాఖ ఏఈ వినోద్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ముందు హిజ్రాల బృందం నాయకురాలు సంగీత ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పై దుమ్మెత్తి పోశారు. హిజ్రాలు సహనం నశించి అధికారులను బండబూతులు తిట్టారు. అయితే మొదట విల్లాస్ లు అమ్మిన సీఎస్కే వెంచర్ ఓనర్ సురేష్ అగర్వాల్ ఆ తర్వాత శిల్ప సంస్థ వారికి తిరిగి ఫేస్ టు ప్రాంతాన్ని అమ్మివేశారని, ప్రస్తుతం ఇరువురి మధ్య ఉన్న విభేదాల కారణంగా ఇప్పుడు ఇక్కడ విల్లాస్ కొన్న వారికి పూర్తిగా ఇబ్బందులు



ఏర్పడుతున్నాయని ఇక్కడ అద్దెకు ఉన్నవారు కూడా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గత మూడు రోజులుగా కరెంటు లేక నానాయా తన పడుతున్నామని హిజ్రాలు తెలిపారు . సీఎస్కే వెంచర్ యజమాని చాలామందికి ఇక్కడ ఇండ్లు అమ్మిన తర్వాత కరెంటు ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం వహించడంతో ఈ సమస్య ఏర్పడిందని తెలిపారు. కనివిని ఎరుగని విధంగా హిజ్రాలు విద్యుత్ శాఖ కార్యాలయానికి వచ్చి శాపనార్థాలు పెడుతూ బండ బూతులు తిడుతు నానా శాపనార్థాలు పెట్ట డంతో అధికారులు తలలు పట్టుకున్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్కు నిధులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి..

నిర్మల్ జిల్లా భైంసా నవంబర్ 1అమృత్ తెలంగాణ భైంసా పట్టణ కేంద్రం లోని రాహుల్ నగర్ లో భైంసా ఎస్సీ కమిటీ హాల్ కొరకు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి, ప్రొసీండింగ్ కాపీ ఇవ్వటం జరిగింది. పనులుకూడా పూర్తి అవ్వడంతో అధికారులతో మాట్లాడి సుమారు 2 లక్షల 38 వేయిల 916 రూపాయల చెక్కును కూడా ఇప్పించటం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కు మాజీ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దళిత సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భీమ్రావు వాగు మారే, ప్రధాన కార్యదర్శి సురేష్ పట్టి రావు గౌరవ అధ్యక్షులు సూర్య దాస్ మహదే లక్ష్మణ్ జాడే, అనురాత్ గర్కె గౌతమ్ లోక్కండి, సారనాథ్ పింగళే



ఎస్సీ కమ్యూనిటీ హాల్కు రెండు లక్షల 38,000 రూపాయల చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,

మరియు కన్వీనర్ ధర్మాజీ చందనే, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రాము సాయినాథ్ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ముఖ్య అతిథిగా పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



: రిబ్బెన కట్ చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ లో నూతనంగా ఏర్పాటుచేసిన స్టార్ లైట్ కేఫ్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు సొన్ కాంబ్లే నరేష్, కిరణ్ లను అభినందనలు తెలపడం జరిగింది. వారి వెంట షకీల్, ఆజాద్ సమద్ పార్టీ అధ్యక్షుడు పరమేశ్వర్, మాజీ ఎంపిటిసి నిమ్మల ప్రశాంత్, అంబేద్కర్ ఐక్య వేదిక పోరాట సమితి అధ్యక్షుడు భూమన్న, మహేశ్ షిండే, శేఖర్ , ఆశిష్, కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# పేరు ఇందిరమ్మ ఇళ్ళకు, తరలిస్తోంది ప్రైవేట్ ఇళ్ళకు

## అక్రమంగా తరలిపోతున్న సన్నపు ఇసుక చోద్యం చూస్తున్న అధికారులు.



ట్రాక్టర్ లో అక్రమంగా తలిస్తున్న సన్నపు ఇసుక

రాయికల్ అమృత్ తెలంగాణ నవంబర్ 01: మండలంలోని గోదావరి తీరప్రాంతాలు, పెద్దవాగు పరిసర గ్రామాల నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో సన్నపు ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రవాణా చేస్తున్నారు. సంబంధిత శాఖాధికారులు కళ్ళుమూసుకున్న తరహాలో వ్యవహరిస్తుండటంతో ఇసుక దళారులు మరింత దూకుడుగా మారారు. పట్ట పగలే ట్రాక్టర్లతో పట్టణానికి ఇసుకను తరలిస్తుండగా, మార్కెట్లో ఒక్కో ట్రిప్పుకు 6వేల నుండి 8వేల వరకు ధర వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఇందిరమ్మ ఇళ్ల సాకు తో ఇసుక మాఫియాలు భారీగా అక్రమ ధనార్జనకు పాల్పడుతున్నాయి.అధికారులు వెంటనే స్పందించి,ఇందిరమ్మ ఇళ్ల పేరుతో జరుగుతున్న ఈ అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

# పశువులకు టీకాలు వేయించాలి

రాజోలి: అమృత్ తెలంగాణ పశువులకు రైతులు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని రాజోలులి మండల పశు వైద్యాధికారి డాక్టర్ మల్లేష్ తెలిపారు రాజోలి మండలంలోని చిన్న ధన్వాడ గ్రామంలో శనివారం రోజు డాక్టర్ మల్లేష్ పశువులకు టీకాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 110 గేదెలకు 125 ఎద్దులు, ఆవులకు మొత్తం 235 పశువులకు టీకాలు వేసినట్లు వైద్యాధికారి మల్లేష్ తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటినరీ అసిస్టెంట్ పాలాగు గోపాల్ మిత్ర సతీష్ భాస్కర్ సహా పాడి రైతులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న ఇట్టడి సుశాంత్ రెడ్డి



సుశాంత్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు ఎల్టి మహేందర్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ పట్టణం బంగారి గూడా లోని ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయం వెంకటేశ్వర స్వామి దేవాలయం లో సుశాంత్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయం సందర్శించారు సందర్శించిన తర్వాత గోడలకు ప్రైమర్ కలర్స్ కావాలి అని కమిటీ సభ్యులు సూచనలు చేశారు ఆయన వెంటనే 40ltrs ప్రైమర్ లిజై హనుమాన్ ఫర్టిలైజర్స్ బేల ఇట్టడి సుశాంత్ రెడ్డి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పూజారి నరేష్

ఆలయ కమిటీ సభ్యులు ఎల్టి మహేందర్ రెడ్డి, శంకర్,వెంకటి, స్వామి ,ప్రమోద్,రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ: అశోక్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 01: జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు, నేటి నుండి నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం, పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

# విభిన్న నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కేటుగాళ్ల నిజస్వరూపం బట్టబయలు.

**అమ్మాయిల గొంతు మార్చి ప్రజలను మోసం చేస్తూ పట్టుబడ్డ నిందితుల దర్యాప్తులో కీలక నిజాలు.**
**అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ లివింగ్ రిలేషన్షిప్ అంటూ మోసం.**
**మోసం చేసిన డబ్బులతో ఖరీదైన మొబైల్ ఫోన్, బైకు కొనుగోలు.**
ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్
**ముఠాలో మరికొందరి సభ్యుల పాత్ర పై దర్యాప్తు.**
**నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ సమస్యలను దూరం చేస్తామని మోసం.**
**తవ్వే కొద్ది నిజాలు బయటకు వస్తున్న తీరు**
**మ్యారేజ్ బ్యూరో పేరుతో లివింగ్ రిలేషన్షిప్ సరికొత్త మోసాలు చేస్తున్న కేటుగాళ్లు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1. మాలోత్ మంజి ఏ కృష్ణవేణి (21) s/o బాలు, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A2. బుక్య గణేష్ (19) s/o శ్రీను,రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A3. రూపవత్ శ్రావణ్ కుమార్ (18) s/o శంకర్, రామచంద్రపురం తండా, మఠంపల్లి మండల్, సూర్యాపేట జిల్లా.

A4) మైనర్ బాలుడు, రామచంద్రపురం తండా మఠంపల్లి మండలం. సూర్యాపేట జిల్లా.

శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో రిమాండ్ చేయబడిన అంతర్రాష్ట్ర మోసగాళ్ళ ముఠా సభ్యుల దర్యాప్తునందు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలుపుతూ,

వారు మోసాలకు పాల్పడ్డ వివరాలు

మోసగాళ్లు అమ్మాయిల గొంతు మార్చి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు లక్ష్మీకాంత వద్ద 8 లక్షల రూపాయలు మోసం చేస్తే కేసు నమోదు చేసే విచారణ చేపట్టడం జరిగింది.

విచారణలో బయటపడ్డ నిజాలు

నిజాంపేట్ మెదక్ జిల్లా నందు సంతోష్ వద్ద నుండి 48000 అమ్మాయిల గొంతుతో మోసం చేయడం జరిగింది.

Cr 65/2025, 318 (4) BNS, sec 66-D IT ACT.

అదేవిధంగా నిందితులు మోసపూరితమైన మాయ మాటలతో అమ్మాయిల పేరుతో కామారెడ్డి జిల్లా లింగంపేట నందు రాములు అనే వ్యక్తి దగ్గర నుండి ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. Cr 90/2025 u/sec




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

318 (4) BNS & sec 66 (c) IT ACT.

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నందు మాయమాటలతో ఒకరిని మోసం చేయడం జరిగింది.

ఫ్లిప్ కార్ట్ నందు కొనుగోలు చేసిన వస్తువులతో ఆన్లైన్ నందు సమస్యలు పరిష్కరిస్తాం అని వీడియో కాల్ ద్వారా మంత్ర గాని వేషధారణలో పశువుల ఎముకలతో ఆన్లైన్ నందు నకిలీ క్షుద్ర పూజలు చేస్తూ పలువురు ని మోసం చేయడం జరిగిందని తెలిపారు.

ఆన్లైన్ నందు అమ్మాయిల ఫోటోలతో మ్యారేజ్ బ్యూరో అంటూ సహజీవనం పేరుతో పలువురుని మోసం చేయడం జరిగిందని తెలిపారు. మోసం చేసిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడి ఖరీదైన ఐఫోన్ మరియు బైక్ లను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఐటి కోర్ ఎస్సై గోపికృష్ణ, ఎస్సై రమ్య, ఏఎస్ఐ గోకుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# నూతన ఆటో స్టాండ్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ నవంబర్ 01: జగిత్యాల అర్బన్ మండలం హౌసింగ్ కాలనీలో శనివారం నూతన ఆటో స్టాండ్ అడ్డను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆటో కార్మికులకు అన్ని విధంగా మేము అండగా ఉంటామని మాట్లాడారు. అలాగే అర్బన్ హౌసింగ్ కాలనీలో ఒక ఆటో స్టాండ్ బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అదువాలా లక్ష్మణ్, కరీంనగర్ జిల్లా డీజిల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు తొలిప్రేమ శీను, చింత సుధీర్, రామగిరి, రమేష్ స్వామిస్వామి అఖిల్, అఖిల్, ఇమ్రాన్ శ్రీనివాస్ ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును ఆదుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం అండ: కలెక్టర్



వనపర్తి : అమృత్ తెలంగాణ: రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకుని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్ తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన రైతు ఆర్ చంద్రయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అదనపు కలెక్టర్ అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కోతకోట మండలం చెందిన ఆర్. చంద్రయ్య అనే రైతుకు సంబందించిన రైతు 25 మేకలు ఆగష్టు 7న, గులికల మందు తినడంతో మరణించాయి. చనిపోయిన మేకలకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ కు

దరఖాస్తు చేసుకున్నారన్నారు. రైతు వినతిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ తరఫున రైతుకు రూ.1.5 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ మంజూరు చేయించి చెక్కును అందజేసినట్లు తెలిపారు.

# దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలి

వనపర్తి :అమృత్ తెలంగాణ: మెంథా తుఫాన్ వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటలకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి మండలం నర్సింగాయిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, గోపాల్పేట పోలికేపాడులలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం పోలికపాడులో మాట్లాడారు. వర్షానికి జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు. పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తాడిపర్తి లో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు



లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు.

# ప్రయాణికులను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్.

నిందితుడిపై ఇదివరకే పట్టణంలో రౌడీషీటు నమోదు.
నిందితుడికి వాహనం అద్దెకు ఇచ్చిన వాహనం స్వాధీనం.
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.
హెూటల్కు తీసుకువెళ్తానని నిర్మల్ ఖానాపూర్ వద్ద వదిలిన నిందితుడు.
వాహన యజమానులు నిందితులకు, నేరస్తులకు వాహనాలకు
అద్దెకు ఇస్తే వారు చేసే నేరాలకు వాహనం స్వాధీనం అవుతుందని సూచన.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఫిర్యాదుదారు :- సర్దర్ విక్రమిత్ సింగ్ S/O హర్మేష్, వయస్సు 32 సంవత్సరాలు, కులం సిక్కు, వృత్తి: హార్వెస్టర్ పార్మెన్, పంజాబ్ రాష్ట్రంలోని మరదన్ లోని సంగ్రూర్ గ్రామం, ఇప్పుడు ఆదిలాబాద్ లాడ్జిలో ఉంటున్నాడు.

తేది 21.10.2025 రోజున రాత్రి 2330 గంటలకు భోజనం చేయడానికి లాడ్జ్ నుండి బయలుదేరాడు, ఇద్దరు వ్యక్తులు తనను చూసి, ఆటోలో వచ్చి, ఎక్కడికి వెళ్ళాలో అడిగారు, దానిపై అతను భోజనం చేయడానికి అని వారికి సమాధానం ఇచ్చాడు. ఇంతలో వ్యక్తులు అతన్ని నమ్మించారు. హైవే రోడ్డులో మంచి ఆహారం అందుబాటులో ఉందని మరియు ఆటో b . No TG 01T1 288 లో తమతో పాటు తీసుకెళ్లారు. అప్పుడు ఒక వ్యక్తి అతని దగ్గర కూర్చుని డీజిల్ కోసం శ్రీనివాస పెట్రోల్ పంప్ వద్ద ఆటోను ఆపి, డబ్బులు చెల్లింపు చేయమని చెప్పాడు. అతను చెల్లింపు చేస్తున్నప్పుడు వ్యక్తి తన ఫోన్ పే పాస్వర్డ్ చూసినడు. అక్కడ నుండి వెళ్ళిన తరువాత నేరడిగొండ సమీపం లో అతనికి ఎక్కువగా మద్యం త్రాగించారు. తర్వాత అతని వద్ద నుండి డబ్బులు మరియు ఫోన్ తీసుకుని నిర్జీవ ప్రదేశంలో వదిలి వెళ్ళినరు. 22.10.2025 న సుమారు 0730 గంటలకు అతను నిర్జన ప్రదేశంలో ఉన్నాడు. అక్కడ నుండి అతను వెళ్లి కొంతమంది వ్యక్తులను చూశాడు, వారు ఆదిలాబాద్ నుండి ఖానాపూర్ ప్రాంతంలో ఉన్నారని వారికి చెప్పారు. వెంటనే కొంతమంది వ్యక్తులతో ఫోన్ చేసి డబ్బు తీసుకుని 22.10.2025 న మధ్యాహ్నం 12:30 గంటలకు బస్సులో ఖానాపూర్, నిర్మల్ మీదుగా ఆదిలాబాద్కు తిరిగి వచ్చాడు. వ్యక్తులు నికర నగదు రూ.50,000/- అతని ప్యాకెట్. నుండి మరియు అతని ఒప్పో రెనో 13 ప్రొ ఫోన్ దాని సిమ్ నెం. 6283623332, మొబైల్ను దొంగిలించాడని చెప్పాడు. ఆ తరువాత, అతను తన ఖాతాను తనిఖీ చేసాడు, అందులో రూ.46,000/- ఇతర అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది.

28 వ తారీకున ఉదయం 2 టౌన్ CI గారు తన సిబ్బంది తో కలిసి బస్టాండ్ ఏరియా లో వెహికలే చెకింగ్ చేయుచుండగా నిందితులు ఇద్దరు మళ్ళీ ఆదేవిదంగా నేరం చేయడానికి వచ్చి దొరికిపోయారు.

నిందితులు:

A-1: రాథోడ్ యువరాజ్ S/ దత్తా, వయస్సు: 27 సంవత్సరాలు, కులం : లంబాడా, ఎక్క: డ్రైవర్, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ గ్రామం.)

A-2: జాదవ్ కిరణ్ 5/ రమేష్, వయస్సు: 28 సంవత్సరాలు, కులం0: లంబాడా, ఎక్క: కూలీ, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ గ్రామం.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ హిస్టరీ

A-1: రాథోడ్ యువరాజ్ 5/ దత్తా, వయస్సు: 27 సంవత్సరాలు, కులంం: లంబాడా, ఎక్క: డ్రైవర్, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ గ్రామం.)

# పాఠశాలలలో మౌలిక వసతులు తప్పనిసరి..



వెల్దండ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పాఠశాల యజమాన్యాలు విద్యార్థులకు పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులు తప్పనిసరిగా సమకూర్చాలని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. శనివారం వెల్దండ ఎమ్మార్సీ కార్యాలయంలో వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో, ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మండల విద్యాధికారి చంద్రుడు మౌనిక వసతుల కల్పన పై పలు సూచనలు సలహాలు అందజేశారు. ప్రధానంగా విద్యార్థులకు కావలసిన త్రాగునీరు, టాయిలెట్స్ , ప్లే గ్రౌండ్ తదితర అవసరాలు తీర్చేలా పాఠశాల ప్రాంగణం ఉండాలన్నారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలు




క్రిష్ణ :అమృత్ తెలంగాణ: తెలంగాణా రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జన్మ దిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండల కేంద్రంలో మండల యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్, సీనియర్ యువజన నాయకులు పల్లె సురేష్ ఆయా గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు కేకును తినిపించుకున్నారు.




# నాని 'జెండా పై కపిరాజు' హీరోయిన్ పెళ్లి!



నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. దక్షిణాదిన నాలుగు ప్రధాన భాషల్లో నటించింది పార్వతి నాయర్. నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో పలు చిత్రాలతో పాపులరైన ఈ బ్యూటీ ఇప్పుడు పెళ్లితో జీవితంలో సెటిలవుతోంది. పార్వతి నాయర్, చెన్నైకి చెందిన వ్యాపారవేత్త అశ్రిత్ అశోక్‌ను వివాహం చేసుకోనుంది. వారి బంధాన్ని ఇరు కుటుంబాలు ఆమోదించాయి. నిశ్చితార్థ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. మెహందీ , హల్దీ సహా ప్రీవెడ్డింగ్ వేడుకలు ఫిబ్రవరి 6న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. పార్వతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో నిశ్చితార్థ ఫోటోలను షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఓ కార్యక్రమంలో కలిసాక మాటలు కలిసాయని ఇప్పుడు ప్రేమలో ఉన్నామని పార్వతి వెల్లడించారు. కొన్ని నెలల పాటు ఈ జంట డేటింగ్ సాగింది. చెన్నైలో మలయాళం, తెలుగు సంప్రదాయాలను అనుసరించి తల్లిదండ్రుల ఆమోదంతో వివాహం చేసుకుంటున్నామని, వివాహానంతర వేడుకలు కేరళలో జరుగుతాయని నాయర్ వెల్లడించారు. అయితే పార్వతి నాయర్ వివాహ తేదీని ఇంకా ప్రకటించలేదు. కమల్ హాసన్ -ఉత్తమ విలన్, గౌతమ్ మీనన్ యెన్నై అరిందాల్ (ఎంతవాడు కానీ- అనుష్క), ఎంగిట్ట మోతాతే, నిమిర్ వంటి చిత్రాలలో తన నటనతో మెప్పించింది. దళపతి విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ది గోట్'లో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. 2025 ఫిబ్రవరి 7న విడుదల కానున్న 'అలంబన' చిత్రంలో పార్వతి కీలక పాత్ర పోషించారు. పెళ్లి తర్వాత నటిస్తుందా లేదా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అందాల మీను కవర్ స్టిల్ చూశారా!




'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. టాప్ లిస్ట్ ఇదే! గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షీ మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బిగ్గెస్ట్ హిట్‌ను దక్కించుకోవడంతో జోరు మీదున్న ఈ అమ్మడికి ముందు ముందు ఇలాంటి స్పెషల్ కవర్ స్టిల్స్ మరిన్ని దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఎంజాయ్ చేస్తోంది. గత నెల రోజులుగా సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంటూనే ఉంది. వెంకటేష్, మీనాక్షి చౌదరితో కలిసి తగ్గకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నా సినిమాలో ఎవరి ప్రాముఖ్యత వారికి ఉంది. అందుకే మీనాక్షికి సైతం ఈ సినిమాతో మంచి గుర్తింపు దక్కింది.

ఆకట్టుకునే అందంతో పాటు అలరించే నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో ముందు ముందు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబుతో లీడ్ పెయిర్ కోసం, ప్రభాస్‌తో నటించడం కోసం వెయిట్ చేస్తున్నట్లుగా ఈ అమ్మడు ఆమధ్య తన మనసులో మాట చెప్పుకొచ్చింది.

# అజిత్ 'పట్టుదల'.. తెలుగు ఓపెనింగ్స్ సంగతేంటి??



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదామయూర్చి). కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదామయూర్చి). సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటించగా మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే మూవీ షూటింగ్ కంప్లీట్ అవ్వగా.. పొంగల్ కు విడుదల కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందిన పట్టుదల మూవీ.. ఫిబ్రవరి 6వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు ట్రై చేస్తున్నారు. వరుస పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు.



ఆయేషాఖాన్ హాట్ ఇన్ బ్లాక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com